జహీరాబాద్: న్యాల్‌కల్ మండలం హద్నూర్‌లో బతుకమ్మ వేడుకల్లో అధికారులు, మహిళలు

జిన్నారం: మంత్రికుంటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

అమీన్‌పూర్: బీరంగూడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కోహీర్: దిగ్వాల్ గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

నిజాంపేట్: గంగమ్మ ఒడికి తరలివెళ్తున్న సద్దుల బతుకమ్మ

పటాన్‌చెరు: సద్దుల బతుకమ్మ వేడుకలకు హాజరైన ప్రజలు

సంబురంగా సద్దుల బతుకమ్మ

సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. గురువారం ఊరూ వాడా పూల వనాలయ్యాయి. తంగేడు, గునుగు, కట్ల, చేమంతి, బంతి ఇలా తీరొక్క పూలతో బతుకమ్మలను అందగా పేర్చారు. మధ్యలో గౌరమ్మను పెట్టి పూజించారు. సాయంత్రం వేళ బతుకమ్మలను మహిళలు ఒక దగ్గర చేర్చి పాటలు పాడుతూ సందడి చేశారు. బతుకమ్మ ఆడిపాడిన తర్వాత దగ్గర్లోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసి వచ్చే ఏడాది మళ్లీ రావమ్మా అంటూ గౌరమ్మను సాగనంపారు. బతుకమ్మ వేళ డీజే పాటలు, కోలాటాలు, చిన్నారుల సందడితో అందరిలో ఉత్సాహం నిండింది. సంవత్సరానికి ఒక సారి వచ్చే పండుగ బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలు పుట్టింటికి వచ్చి సంతోషంగా గడిపారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్ 10

పుల్కల్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు,చిన్నారులు

గుమ్మడిదల: బొంతపల్లిలో బతుకమ్మ ఆటలు ఆడుతున్న మహిళలు

రామచంద్రాపురం: నగదు బహుమతి ఇస్తున్న యాదమ్మ, కార్పొరేటర్ పుష్పానగేశ్

కల్హేర్: తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మతో మహిళలు, పురుషులు

బొల్లారం: బతుకమ్మ ఆడుతున్న చైర్‌పర్సన్ రోజారాణి

మనూరు: మాయికోడ్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

హత్నూరలో..

చౌటకూర్‌లో..

మునిపల్లి: పెద్దలోడిలో బతుకమ్మలతో..

కంగ్టి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు, పాల్గొన్న అధికారులు

అందోల్ : నేరడి గుంటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ



పాశమైలారంలో బతుకమ్మ ఉత్సవాల్లో మాట్లాడుతున్న మాజీ స్పీకర్ మధుసూదనా చారి

మాజీ స్పీకర్ మధుసూదనాచారి

పటాన్‌చెరు, అక్టోబర్ 10: సమైక్య పాలనలో బతుకమ్మ పండుగకు తెలంగాణ సమాజం దూరమైందని, కేసీఆర్ తెలంగాణ పోరాట ఉద్యమ ప్రభావంతో బతుకమ్మ పండుగకు పూర్వ వైభవం వచ్చిందని మాజీ స్పీకర్ మధుసూదనాచారి అన్నారు. గురువారం పటాన్‌చెరు మండలం పాశమైలారంలో బీఆర్ఎస్ నాయకులు మోటే కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నారు. మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధుడు కేసీఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని మహోన్నతమైన దశకు తీసుకొని వచ్చినప్పుడు తెలంగాణ ఆడబిడ్డల పోరాట వేదికగా బతుకమ్మ పండుగ మారిందని గుర్తు చేశారు. ఆడబిడ్డల జీవితగాథలను పాటలరూపంలో వినడం గొప్ప అనుభూతి అన్నారు. నేడు బతుకమ్మను అమెరికా, యూరోప్, గల్ఫ్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో జరుపుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, గడీల శ్రీకాంత్‌గౌడ్, ప్రముఖ టీవీ యాంకర్ గంగవ్వ, చంద్రశేఖర్‌రెడ్డి, చందుముదిరాజ్, నవీన్‌రెడ్డి, వీరేశం, రమేశ్, శంకర్, సత్యనారాయణ, రాములు, శ్రీధర్ పాల్గొన్నారు.

పాశమైలారంలో బతుకమ్మను ఆడుతున్న మహిళలు

పాలాల్లో వన్యమృగాల సంచారం!

జహీరాబాద్, అక్టోబర్ 10: జహీరాబాద్ పట్టణ సమీపంలోని రంజోల్ శివారులోని బాబానగర్ కాలనీ పరిసరాల్లోని పంటపొలాల్లో వన్య మృగాల పాద ముద్రలను చూసిన రైతులు, కూలీలు బయాందోళనకు గురువుతున్నారు. గురువారం కాలనీకి చెందిన మొల్ల అజ్జల్‌మియా పొలానికి వెళ్లాడు. పొలంలో పెద్దపెద్ద పాద ముద్రలను గుర్తించాడు. వెంటనే వ్యవసాయాధికారి ప్రదీప్‌కుమార్‌కు సమాచారం ఇచ్చాడు. వారు ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ కృష్ణమ్మ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సిబ్బందితో కలిసి పంటపొలాను సందర్శించి పాద గుర్తులను పరిశీలించారు. ఆ గుర్తులు పులి, చిరుతవి కావని, ఎలుగు బంటివి కావొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. పాదగుర్తుల ఫొటోలు తీసుకొని ఉన్నతాధికారులకు పంపించారు. పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా అడవి జంతువులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. ఆమెవెంట ఏఈవో ప్రదీప్‌కుమార్, బీట్ ఆఫీసర్లు సంజీవ్, భాస్కర్, తుకారం, సంతోషి ఉన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన ఉండాలి

జహీరాబాద్, అక్టోబర్ 10: మానసిక ఆరోగ్యంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, జహీరాబాద్ మున్సిఫ్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిఫ్ కోర్టు ఆవరణలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి అనూష, బార్ ప్రెసిడెంట్ గోపాల్, వైస్ ప్రెసిడెంట్ మాణెన్న, సీనియర్ న్యాయవాదులు పాండురంగారెడ్డి, శ్రీనివాస్ కన్నా, లీగర్ సర్వీసెస్ సిబ్బంది, ప్యారాలీగల్ వలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జహీరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ

డీఎస్సీ అభ్యర్థులు నేడు రిపోర్ట్ చేయాలి

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 10: డీఎస్సీ-2024 అభ్యర్థులు ఈ నెల 11న సాయంత్రం 5 గంటలలోగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జాయినింగ్ రిపోర్ట్ చేయాలని డీఈవో వెంకటేశ్వర్లు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న ఎల్‌బీ స్టేడియంలో 1:1 నిష్పత్తిలో నియామకపత్రాలు అందుకున్న ఉపాధ్యాయ అభ్యర్థులు కొంత మంది మాత్రమే గురువారం డీఈవో కార్యాలయంలో రిపోర్ట్ చేశారని వెల్లడించారు. మిగతావారు ఈ నెల 11న రిపోర్ట్ చేయాలని కోరారు.

ఆందోళన విరమించిన మహిళ

పటాన్‌చెరు, అక్టోబర్ 10: తన భర్తకు సంబంధించి పాత బిల్లులు చెల్లించాలని పరిశ్రమ ఎదుట ఆందోళనకు దిగిన మహిళ అర్ధరాత్రి ఆందోళన విరమించింది. పటాన్‌చెరు మండలం బీడీఎల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాశమైలారం పారిశ్రామికవాడలోని ప్రముఖ పరిశ్రమ ఎదుట తన భర్త లేబర్ కాంట్రాక్టు బిల్లులు ఇప్పటికైనా చెల్లించాలని భర్త మృతదేహంతో ఆందోళనకు దిగిన వైనం తెలిసిందే.. సంబంధిత పరిశ్రమ యాజమాన్యం అర్ధరాత్రి స్పందించి పరిశ్రమ ప్రొడక్షన్ మేనేజర్, హెచ్‌ఆర్ మేనేజర్‌లతో మృతుడి భార్య దుర్గ ప్రజాపతితో మాట్లాడించారు. మృతదేహాన్ని పాశమైలారం నుంచి ఛత్తీస్‌ఘడ్‌కు పంపించేందుకు, అంత్యక్రియల ఖర్చును భరించేందుకు ఒప్పుకున్నారు. పరిశ్రమలో ఆ మహిళ భర్త సంజయ్ ప్రజాపతికి సంబంధించిన బిల్లుల బకాయిలు ఉంటే చెల్లిస్తామని హామీ ఇచ్చి ఆందోళన విరమించాలని కోరారు. దుర్గకు రూ.50 వేలు మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకెళ్లే అంబులెన్స్‌కు, రూ.50వేలు అంత్యక్రియలకు అందజేశారు. త్వరలోనే తన భర్తకు చెల్లించాల్సిన బిల్లులను తీసుకొని వస్తానని దుర్గ చెబుతూ ఆందోళన విరమించింది.

రోడ్డు ప్రమాదంలో రెండు బర్రెలు మృతి

రామచంద్రాపురం, అక్టోబర్ 10: గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో రెండు బర్రెలు మృతి చెందిన ఘటన కొల్లూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్సీపురానికి చెందిన ఊరెళ్ల మహేశ్‌కు చెందిన రెండు బర్రెలు బుధవారం రాత్రి తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్ శ్మశానవాటిక రోడ్డులో నడుచుకుంటూ వెళ్తున్న బర్రెలను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. 100కు కాల్ రావడంతో పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. విషయం తెలుసుకున్న రైతు ఆ బర్రెలను చూసి బోరున విలపించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అందోల్‌కు 'అలయ్‌బలయ్' మార్పు

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

అందోల్, అక్టోబర్ 10: అలయ్‌బాలయ్ కార్యక్రమాన్ని మరో చోటుకు మార్చినట్లు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ తెలిపారు. ఈ నెల 14న తేదీన నిర్వహించే ఈ కార్యక్రమానికి సంబంధించి గురువారం అందోల్ సమీపంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్‌హాల్‌ను నియోజకవర్గ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాటాడుతూ.. వట్‌పల్లిలో ఏర్పాటు చేయనున్న అలయ్‌బాలయ్ కార్యక్రమాన్ని వాతావరణ పరిస్థితుల దృష్ట్యా స్థలాన్ని మార్చినట్లు పేర్కొన్నారు. నాయకులు, పార్టీ శ్రేణుల సౌకర్యార్థం కార్యక్రమాన్ని అందోల్‌కు మార్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జైపాల్ రెడ్డి, నాయకులు నారాయణ, లింగాగౌడ్, నాగభూషణం, వీరారెడ్డి, వెంకటేశం, సోర శ్రీధర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

జోగిపేటలో స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

పలువురికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నారాయణఖేడ్, అక్టోబర్ 10: మండలంలోని చాప్ట గ్రామానికి చెందిన సంగప్ప కూతురు చెన్నేశ్వరి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం మండల పరిధిలోని అనంత్‌సాగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నర్సింహులు తల్లి ప్రమాదవశాత్తు కింద పడి కాలికి చికిత్స చేసుకొని రావడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. బీఆర్ఎస్ సిర్గాపూర్ మండల అధ్యక్షుడు సంజీవ్‌రావు పాటిల్, మాజీ సర్పంచ్ సంగప్ప, గ్రామ అధ్యక్షుడు సంతోష్, టీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు అంజాగౌడ్, తాలూకా ఉపాధ్యక్షుడు మల్గొండ, నాయకులు చాకలి శ్రీనివాస్, నాగిరెడ్డి, సంగయ్య, సాయిలు, బీరప్ప తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నారాయణఖేడ్, అక్టోబర్ 10: అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కులను నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అందజేశారు. నారాయణఖేడ్ పట్టణానికి చెందిన వీరన్నకు రూ.18 వేలు, వెంకటాపూర్‌తండాకు చెందిన అన్నిబాయికి రూ.16 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నగేశ్ సేట్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షుడు మల్గొండ, మాజీ ఎంపీటీసీ చాంగిబాయ్ బక్షనాయక్, మాజీ ఉప సర్పంచ్ మారుతి, సుధాకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శిస్తున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

10ఎన్‌కెడి03ఏ: చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

భూ తగాదాలో ఇరు వర్గాలకు గాయాలు

ఆందోళన చేస్తున్న రాజోలా గ్రామస్తులు

జహీరాబాద్, అక్టోబర్ 10: న్యాల్‌కల్ మండలంలోని రాజోలాలో ప్రభుత్వ, ప్రైవేటు భూములకు సంబంధించిన వివాదంలో ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. దీంతో ఇరువురికీ గాయాలు కావడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. గ్రామంలో ప్రభుత్వ, ప్రైవేటు భూములకు సంబంధించి కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయమై పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానీ, నేటికీ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. గురువారం ఆయా భూముల్లో నుంచి కొందరు పొలాలకు వెళ్లే సమయంలో కొందరు అడ్డుకున్నారు. దీంతో మరికొందరు గ్రామస్తులు గ్రామంలోకి వెళ్లే దారిలో రాళ్లను అడ్డం పెట్టారు. ఈ విషయంలో గ్రామానికి చెందిన ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి గొడవకు దారితీసింది. ఇరువురికీ గాయాలు కావడంతో ఇరువర్గాలకు చెందిన వారు హద్నూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం గ్రామ నాయకులు, ప్రజలు కలిసి న్యాల్‌కల్ తహసీల్దార్ భూపాల్‌ను కలిసి సర్వే చేపట్టి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. అనంతరం కార్యాలయం బయట భూముల సర్వేను వెంటనే చేపట్టాలని ఆందోళన చేపట్టారు. సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు గ్రామానికి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యాంరావు వెళ్లి భూముల్లో నుంచి వెళ్లకుండా కొందరు అడ్డంగా వేసిన రాళ్లను తొలిగించారు. సోమవారం గ్రామాన్ని సందర్శించి వివాదాస్పదంగా మారిన భూముల సర్వేను చేపడుతామని తహసీల్దార్ భూపాల్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

మహిళ మృతదేహం లభ్యం

పటాన్‌చెరు, అక్టోబర్ 10: పటాన్‌చెరులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం.. గురువారం పటాన్‌చెరు పట్టణంలోని వెంకటేశ్వర కాలనీకి వెళ్లే దారిలో పంక్చర్ దుకాణం వెనుక ఒక మహిళ(40) మూర్ఛవ్యాధితో నోట్లో నురుగతో ఆపస్మారకంగా ఉంటే చూసిన మెకానిక్ షాప్‌లో పని చేసే శివ, సయ్యద్ 108లో ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వైద్యుడు చూసి ఆ మహిళ మృతి చెందినట్టు నిర్ధారించాడు. స్థానికుడు ఎండీ సాహిద్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆ మహిళ చేతిపై గంగా అని పచ్చబొట్టు ఉందని పోలీసులు తెలిపారు. గుర్తిస్తే 87126 56756, 87126 56724కు సమాచారం ఇవ్వాలని కోరారు.

కార్మికుడి మృతి

పటాన్‌చెరు, అక్టోబర్ 10: పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో గాయపడిన కార్మికుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. బీడీఎల్ సీఐ స్వామిగౌడ్ తెలిపిన కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం శేరిగూడకు చెందిన ఎర్రవల్లి శంకర్(38) పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని సింథోకెమ్ ల్యాబ్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ యూనిట్-2లో కార్మికుడు. ఈ నెల 1న డ్యూటీకి వెళ్లాడు. బాయిలర్ వద్ద ఎర్రవల్లి శంకర్, మరో కార్మికుడు కృష్ణంరాజుతో కలిసి పనిచేస్తున్నాడు. బాయిలర్ గేట్‌వాల్‌ను తెరిచే సమయంలో దాంట్లో ఉన్న వేడినీరు ఇద్దరిపై పడడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. శంకర్ గురువారం డీఆర్‌డీవో అపోలో దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కృష్ణంరాజు కోలుకుంటున్నాడు. ఈ మేరకు భార్య ఎర్రవల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఫోన్ తెచ్చిన తంటా.. యువకుడి ఆత్మహత్య

చౌటకూర్, అక్టోబర్ 10: మొబైల్ తెచ్చిన తంటా ఓ యువకుడి నిండు ప్రాణాన్ని బలిగొన్నది. పుల్కల్ ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన మాదిగ రాజు, మాదిగ దీపక్ స్నేహితులు. బుధవారం సైకిల్‌పై పొలానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో రాజు(17) ఫోన్ కింద పడి పగిలిపోవడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో మాదిగ రాజు దీపక్‌ను కొట్టగా అదే పొలంలో పనిచేస్తున్న దీపక్ తాత లింగమయ్య వచ్చి రాజును కొట్టాడు. అవమానంగా భావించి ఇంటికి వచ్చిన రాజు ఫోన్ ఏమైందని తల్లిదండ్రులు అడుగుతారన్న భయంతో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీపక్, లింగమయ్యల కారణంగానే తమ కుమారుడు రాజు మృతి చెందాడంటూ కుటుంబీకులు దాడి చేసేందుకు ఉపక్రమించారు. ఇంతలో ఇరుగుపొరుగు వారు కల్పించుకొని నచ్చజెప్పారు. రాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అనంతరం గురువారం రాత్రి రాజు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ మేరకు ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాజు మృతికి కారణమైన దీపక్, లింగమయ్య పరారీలో ఉన్నారు. పరిస్థితులు ఉద్రిక్తంగా ఉండటంతో గ్రామంలో పోలీసు పికెటింగ్ నిర్వహిస్తున్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదారులను కోరుతూ రుణగ్రహీతలకు /హామీదారుకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదారు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేదీ: **21 అక్టోబర్ 2024న మ. 12.30గం. నుండి మ. 3.30గం. మధ్య** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	జహీరాబాద్	xxxxxxxxxxxx7164	సాయిరెడ్డి మేఘమాల	1622365	04 ఆగస్టు 24	375.7	336
2	జహీరాబాద్	xxxxxxxxxxxx3901	లోకేష్	909205.3	24 సెప్టెంబర్ 24	187.65	183.35
3	జహీరాబాద్	xxxxxxxxxxxx0099	కొలన్ నారాయణరెడ్డి	172704	15 మార్చి 24	39.9	38.9
4	జహీరాబాద్	xxxxxxxxxxx4361	కొబ్బజిగారి కల్పన	266951.2	24 సెప్టెంబర్ 24	69.3	54.8
5	మెదక్ TG	xxxxxxxxxxxx2150	ఉయ్యాల శ్రీనివాసరావు	85716	26 ఆగస్టు 24	23.87	23.67
6	బీరంగూడ MED TG	xxxxxxxxxxxx8786	దొకూరి అజయ్‌రెడ్డి	326541	24 సెప్టెంబర్ 24	77.3	73.6
7	బీరంగూడ MED TG	xxxxxxxxxxxx4499	షేక్ గౌస్ జాన్	73871	24 సెప్టెంబర్ 24	17.7	17.3
8	జహీరాబాద్	xxxxxxxxxxx1302	చిందనూరి విశాల్ రెడ్డి	175559	04 ఆగస్టు 24	35.2	32.7
9	సిద్దిపేట	xxxxxxxxxxx5082	ముస్కాన్‌పేట్ బాబు	193058	04 ఆగస్టు 24	36.3	35.5
10	సిద్దిపేట	xxxxxxxxxxxx8303	మహమ్మద్ జాఫర్	103759	06 సెప్టెంబర్ 24	24.3	24.1

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండర్ యొక్క వెబ్‌సైట్)లో **మ. 12.30 గం. నుండి మ.3.30 గం.** మధ్య(సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండర్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.
అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్